# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం
26.01.2026


## ఘనంగా మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు పాల్గొన్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం సద్భావనకు చిహ్నంగా నిలిచింది.



## నా ఓటు నా హక్కు, ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్యా పునాదులు పదిలం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, జె.పి. నగర్, ఎం.ఎ. నగర్, విడీయా కాలనీ, ఆర్‌బీఆర్ ఎస్టేట్ ప్రాంతాలలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన ప్రజానాయకులు రామప్రభు , ఓటు హక్కు వినియోగం, ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది అని ఓటర్లకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పకుండా ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు వేయాలని, ఇప్పటికే ఓటర్లుగా ఉన్నవారు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ చాలా మంది ఓటర్లు ఎన్నికల సమయంలో ఓటు వేయడం లేదని, చదువుకున్న యువత ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు వివరించి, మంచి నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.




## యోగతో ఆరోగ్యం, ప్రశాంతత

**- పతాశీజలి యోగ సమితి తాండూరు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్**

**తాండూరు,జనవరి 25 :**

యోగతో ఆరోగ్యం, ప్రశాంతత, మనశాంతి కలుగుతుందని పతాంజలి యోగ సమితి తాండూరు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ తెలిపారు. ఆదివారం పతాశీజలి యోగ సమితి ఆధ్వర్యంలో తాండూరు అర్బన్ పార్క్ నుండి హిందూర్ వరకు 5కే రన్ విజయవంతంగా చేపట్టారు. 5కే రన్ లో యోగ సమితి సభ్యులు యూవకులు, అధికారులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి రోజు యోగ తో పాటు వాకింగ్, జాకింగ్, రనింగ్ చేయడం ఎంతో ఆరోగ్యం అని తెలిపారు. డబ్బులు ఎంత సంపాదించినా ఆరోగ్యం బాగా లేకపోతే వ్యర్థమే అన్నారు. వ్యాయామం, ప్రాణయం తో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం కేటాయించి యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం కంటే మిన్న మరొకటి లేదని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రైతు చెంతకే 'భూధార్'.. సర్వే వ్యవస్థలో విప్లవం

**-క్షేత్రస్థాయిలోకి లైసెన్స్‌డ్ సర్వేయర్లు**
**-పాత పద్ధతులకు స్వస్తి.. ఆధునిక 'రోవర్స్'తో కొలతలు-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**ఖమ్మం, నీలగిరి వాస్తు ప్రతినిధి జనవరి 25:**




భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

**అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించాం" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు.

**ధరణి అక్రమాలపై ఉక్కుపాదం**

ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం**

హైదరాబాద్ నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వారధులు.. సేవా శిఖరాలు: ఉమ్మడి జిల్లాల స్ఫూర్తి ప్రదాతలు 'కంచర్ల' కుటుంబం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

ఒక చేత్తో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూనే, మరో చేత్తో ఆపన్న హస్తం అందిస్తూ.. ఆధ్యాత్మిక పథంలో అడుగులు వేయడం అందరికీ సాధ్యం కాదు. కానీ, స్వర్గీయ కంచర్ల వెంకట రాములు వేసిన సేవా పునాదిపై, నేడు ఆయన వారసులు నిర్మిస్తున్న సేవా సౌధం ఉమ్మడి జిల్లాల్లో ఒక అద్భుత దృశ్యం. మూడు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో కంచర్ల ఫ్యామిలీ "సేవే పరమావధి"గా ముందుకు సాగుతోంది. విలువలే పునాది.. ఆధ్యాత్మికతే ఊపిరి నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగవుతున్న తరుణంలో, కంచర్ల కుటుంబం ఐకమత్యానికి, సంప్రదాయానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది.

- ఆధ్యాత్మిక తోడ్పాటు: పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన దేవాలయాల నిర్మాణంలో వీరి పాత్ర అగ్రగామి. భక్తి భావం కేవలం వ్యక్తిగత పూజలకే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఆలయాలను వేదికలుగా మారుస్తున్నారు.
- అపారమైన సేవా గుణం: విద్య, వైద్య రంగాల్లో పేదలకు అండగా ఉంటూ, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఈ కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది.

బుగ్గ రామేశ్వర క్షేత్ర అభివృద్ధిలో కీలక పాత్ర కామారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధి చెందిన బుగ్గ రామేశ్వరం ఆలయ అభివృద్ధికి కంచర్ల కుటుంబం విశేష కృషి చేసింది. కేవలం ఒక్క ఆలయానికే పరిమితం కాకుండా, గత దశాబ్ద కాలంగా ఉమ్మడి జిల్లాలోని ఏ ఆధ్యాత్మిక కార్యక్రమమైనా, ఆలయ నిర్మాణాలకైనా తమ వంతు ఆర్థిక సాయం అందిస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. వీరి భక్తికి, సేవకు గుర్తింపుగా కుటుంబ సభ్యులు ప్రస్తుతం కాణిపాకం ఆలయ డైరెక్టర్‌గా కొనసాగుతుండటం విశేషం.

**సొంత గడ్డపై మమకారం:**



అడవిలింగాల గ్రామాభివృద్ధి
తమ మూలాలను మర్చిపోకుండా, సొంత గ్రామమైన అడవిలింగాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు వెచ్చిస్తున్నారు.

-ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజన పథకానికి పల్లాలు (ప్లేట్లు) వితరణ చేశారు.

- పాఠశాల అవసరాల నిమిత్తం అత్యాధునిక సౌండ్ సిస్టమ్‌ను బహుకరించారు.

"మా నాన్నగారు నేర్పిన క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతనే మమ్మల్ని ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టాయి. ఆపదలో ఉన్న వారికి సాయం చేయడంలో ఉన్న తృప్తి మరెక్కడా దొరకదు."కంచర్ల కుటుంబ సభ్యులుతమ తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ, ఆధ్యాత్మిక రథసారథులుగా ఉమ్మడి జిల్లా చరిత్రలో కంచర్ల ఫ్యామిలీ చెరగని ముద్ర వేస్తోంది. ఈ స్ఫూర్తిదాయక ప్రయాణం ఇలాగే కొనసాగాలని, మరెన్నో సేవా కార్యక్రమాలతో వారు సమాజానికి వెలుగునివ్వాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## " రసాయన ఎరువులు వద్దు.. సేంద్రియ సాగు ముద్దు నేలను కాపాడుకుందాం, భావి తరాలకు ఆరోగ్యాన్ని అందిద్దాం.'

**- "పెట్టుబడి తగ్గాలి.. దిగుబడి పెరగాలి.. ఆర్గానిక్ సాగుతోనే రైతు బతుకు మారాలి."**
**- చందుర్తి రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండల కేంద్రంలో రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన సాగుతో భూమి నిస్సారమవుతోందని, రైతులందరూ సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయం వైపు మొగ్గు చూపి లాభాలు గడించాలని కోరారు. మండల పరిసర గ్రామాల్లో ఉన్న రైతులు భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి నాణ్యతమైన వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు. అదే విధంగా రైతులు అధిక శాతంలో యూరియా పొటాష్ వివిధ రకాల మందులు కలిపి చల్లడం కానీ పిచికారి చేయడం కానీ చేసి భూమి యొక్క సారాన్ని బలహీనపరచొద్దని కోరారు. మన తెలంగాణ రాష్ట్రంలో భూమిలో జింక్ శాతం తక్కువనందున జింకు ఖచ్చితంగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు అవగాహన కల్పించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ కుమార్ తో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల గ్రామ పరిసర రైతులు, అధికా రులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి సేవలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 – గాజులరామారం డివిజన్ శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో యోగాచార్య పూజ శ్రీ జగన్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవాలయ 26వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు మురళీ కృష్ణ, భాస్కర్ , శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కార్తీక్. చందు, చరణ్, భాను, భవన్, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్,



తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరం

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 – గాజుల రామారం డివిజన్ బాలాజీ లే ఔట్ నందు 45.00 లక్షల రూపాయలతో అభివృద్ధిచేసిన కాలనీ పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి గజిబిజి యాంత్రిక జీవితంలో మానసిక ప్రశాంతత, పిల్లలకు ఆటవిడుపు అందించడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ లేఔట్ సంక్షేమ సంఘం సభ్యులు, విశ్వనాధ్ రెడ్డి, అర్జున్ రావు, సతీష్ రెడ్డి, కాంతారావు, అనూప్ కుమార్, రవీందర్ రెడ్డి, సీతారామరెడ్డి, రాందాస్, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, కేశవ, కోటిరెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్



కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడ్మేట్ గ్రామబొడ్రాయి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఒడిబియ్యం,బోనాల సమర్పణ

మల్కాజ్గిరి నీలగిరి వార్త

నేరేడ్మేట్ గ్రామ బొడ్రాయి 11వ వార్షికోత్సవాలు పురస్కరించుకొని ఈ రోజు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఓల్డ్ నేరేడ్మేట్ ప్రధాన రహదారిలోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో బోనం ఒడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, సుఖసంతోషాల కోసం గ్రామ దేవత బొడ్రాయి కి బోనం, ఒడి బియ్యం సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు గంగాధరి రాజు మాట్లాడుతూ వచ్చే తరాలకు బొడ్రాయి యొక్క ఆవశ్యకత తెలిసేలా పూర్వ చిత్రాలను సేకరించి ఫోటో ఎగ్జిబిషన్ గా ఏర్పాటు చేయాలని ఒక పుస్తకాన్ని రచించాలని బొడ్రాయి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ దేవాలయ కమిటీ సభ్యులను శాలువలతో సత్కరించడం జరిగింది.




# ఘనంగా మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

## - విద్యార్థినులకి రామప్రభు చే శానిటైజర్ కిట్లు పంపిణీ..

మియాపూర్ నీలగిరి వార్త

మియాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, మక్త మహబూబ్ పేట్ పాఠశాల లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సంఘ సేవకులు, ప్రజా నాయకులు రామప్రభు చే విద్యార్థినులకు శానిటైజర్ కిట్లు పంపిణీ చేశారు. నేటి బాలికలే రేపటి మహిళలు సృష్టి కీ జీవం పోసే మాతృ మూర్తులు, వారిని భూమి కి ఉన్న సహనం తో పోల్చిన , ఆకాశంలో సగం అన్న అతిశయోక్తి కాదు అలాంటి బాలికలు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండి అన్నీ రంగాలలో రాణించాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏది లేదు అంటూ నిరూపించాలని రామప్రభు అన్నారు. బాలికలందరికీ అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు కార్యక్రమంలోపురుషోత్తంయాదవ్ ,రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,నిమ్మల రామకృష్ణ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి, గంగాధర్, భాగ్యమ్మ, జ్యోతి, లత, స్వరూప, ఎడ్ల కల్పన లతో పాటు పాఠశాలల ప్రిన్సిపాల్ లు వసుంధర, శ్రీకాంత్, భాగ్య ,రేఖ, రాజుయాదవ్, అట్టేపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ & ఆర్యవైశ్య సంఘం లు చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

## - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ & ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వేల్యూ మెడ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై క్యాంపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు మంచి వైద్య సేవలు పొందేలా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొలన్



జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్ మరియు సంఘ అధ్యక్షులు నవీన్,సురేష్, విద్య సాగర్, శ్రవణ్, ఫణింద్ర, వినయ్, రవీందర్, కిరణ్ మరియు వైద్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు చేసేవారి స్థాయికి కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి






నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

25/01/2026

వివేకానంద ఎంబీఏ కళాశాల కన్వొకేషన్ డే కార్యక్రమం షాద్నగర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజ్ సెక్రటరేట్ మరియు కరెస్పాండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. వారితో పాటు కార్యక్రమంలో డా. సురేష్ రెడ్డి (అసోసియేటెడ్ ప్రొఫెసర్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ), డా. అర్జున్ (అసోసియేటెడ్ ప్రొఫెసర్, పాలమూరు యూనివర్సిటీ), కాలేజ్ డైరెక్టర్ వడకట్టా విజయ్ కుమార్, గుంత సత్యనారాయణ కళాశాల లెక్చరర్ రమాదేవి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఉద్యోగ లక్ష్యాలకే పరిమితం కాకుండా, విలువలు, ధర్మం, నైతికతతో కూడిన నాయకత్వాన్ని అలవర్చుకోవాలి అని పిలుపునిచ్చారు. ఉద్యో గాలు చేసే స్థాయికి కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని మరియు గొప్ప మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను శ్రీకృష్ణ భగవానుడు నేర్పిన సూత్రాల ద్వారా నేర్చుకోవచ్చని వివరించారు. అలాగే, స్వామి వివేకానందుల ఆలోచనలు యువతకు జీవితంలో దిశా నిర్దేశం చేసే శక్తివంతమైన మార్గదర్శకాలు అని గుర్తు చేశారు. నమ్మకంతో ముందుకు వస్తే ప్రపంచంలో ఏదైనా సాధ్యమని, మరియు మాకు జీవి తంలో అత్యుత్తమ మేనేజ్‌మెంట్ గురువులు ఎవరు అంటే మన అమ్మనాన్నలే అని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి తల్లి, తండ్రులు కూడా హాజరై ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు మార్ట్ ప్రారంభోత్సవం

## - ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 25/01/2026

షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీలో నూతనంగా మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు మార్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ప్రశాంత్ రెడ్డి,రంగయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి భార్గవ్, మాజీ ఉపసర్పంచ్ మన్మధ రెడ్డి,ఎ+=చూా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,ప్రముఖ రిపోర్టర్ లట్టుపల్లి మోహన్ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ గౌడ్,చక్రం రెడ్డి దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.







# మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్టుల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది

## - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్..

హైదరాబాద్ నీలగిరి వార్త

తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు నా వంతు సహాయ సహకారాలు అందించడానికి నేనెప్పుడూ ముందుంటానని జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారంతెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించిన్న దానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి విచ్చేశారు. అనంతరం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారుల యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ..యూనియన్ కళాకారుల అభివృద్ధి కోసం,వారికున్న ఇబ్బందులను సావధానంగా విని యూనియన్ కు ఉన్న సమస్యలను సభ వేదికగా ప్రసంగించారు. అంతేకాకుండా యూనియన్ కు సొంత స్థలము కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పరిష్కరించడం జరుగుతుం దన్నారు. దీంతోపాటు కళాకారుల కోసం పక్క భవన నిర్మాన కోసం స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. దాంతోపాటు భావన నిర్మాణానికి సొంత విరాళాన్ని



ఇస్తానని సభాముఖంగా ఆయన తెలిపారు. అందుకు యూనియన్ సభ్యులు హర్షద్వానాలు వ్యక్తం చేశారు. అనంతరం రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ..మీ యూనియన్ అభివృద్ధి కోసం సొంత స్థలం కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై సర్వే చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్ జనరల్ సెక్రెటరీ నూకరాజు,ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము,ఎస్ఆర్ఎస్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్,ఆర్గనైజ్ సెక్రెటరీ కేపీ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్,జాయింట్ సెక్రెటరీ రజిని, శ్రీకాళ,ఈసీ కమిటీ సభ్యులు సౌదామిని, మాధురి,పద్మ,నాగమణి,వర్షిత,మలాది కుటుంబ శర్మ,వాలి సత్యప్రకాష్, ,సంజీవ రావు,అకెళ్ళ గోపాలకృష్ణ,ర్యాలీ మోహన్ రావు,వెంకటేశ్వరరావు,పిఆర్ఓ గోంగూర శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ గారి చేతులమీదుగా జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ఆవిష్కరణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా రూపొందించిన 2026వ సంవత్సరం కాలమానిని ఆవిష్కరింపజేశారు. అనంతరం జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం లోని నూతన కమిటీతోపాటు మహిళా సంఘం, యువజన విభాగం సంఘాలకు చెందిన నూతన కమిటీ సభ్యులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం నూతన కమిటీ అధ్యక్షులు వి. సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి భీమయ్య సాగర్, కోశాధికారి వెంకటరమణ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ సాగర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి సాగర్, కోశాధికారి లావణ్య సాగర్, యువజన విభాగం అధ్యక్షులు సంపత్ సాగర్, ప్రధాన కార్యదర్శి కిషోర్ సాగర్, కోశాధికారి సుమన్ సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాంసాగర్, కన్వీనర్ శ్రీనివాస్ సాగర్, సభ్యులు సత్యనారాయణ సాగర్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, గోపాల్ సాగర్, శ్రీరాములు సాగర్, శ్రీనివాస సాగర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం

- బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి బస్తీలలో ఉంటున్నటువంటి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ఏకైక లక్ష్యమని తెలియజేశారు ఇకనుంచి నియోజకవర్గంలో కూడా వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పండగ వెంకటేష్ శ్రీశైలం యాదవ్ సాధు యాదవ్ మహేష్ శివారెడ్డి గణేష్ నరసింహారెడ్డి జగన్ ముదిరాజ్ శివ గౌడ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

దుండిగల్ సర్కిల్ దుండిగల్ లో నిర్వహించిన "దుండిగల్ ప్రీమియర్ లీగ్" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని, కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా చెక్కును అందచేసిన

- హైదరాబాద్ జోన్ సీనియర్ డిజిఎం నరేందర్
- ఏజీఎం శ్రీనివాస్
- డివిజినల్ మేనేజర్ సత్యనారాయణ
- బీమా ప్రతి కుటుంబానికి ఎంతో ధీమా - ఇన్సూరెన్స్ అనేది ప్రతి వ్యక్తికి అవసరం - జీవిత బీమా చేసుకొని ధీమగా ఉండండి
- బీమా ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తుంది

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వికారాబాద్ బ్రాంచ్ జీవిత భీమ చెక్కును పసుల సావిత్రికి అందజేశారు. గ్రామం ఎక్కుమామిడి మండల్ నవపేట్, జిల్లా వికారాబాద్, ఏక్ మామిడి గ్రామానికి చెందిన పసుల గోపాల్ అనే వ్యక్తి వద్ద 54500/ రూపాయలు ఏ ఐ పీ పాలసీ జూన్ 8 -2024 నాడు సేల్స్ ఆఫీసర్ ముక్కు గోపాల్ , డెవలప్మెంట్ ఆఫీసర్ యన్. కుమార్, బిడియం రామచందర్ పాలసీ కట్టించడం జరిగింది. ఈ పాలసీ రెండు సంవత్సరం కొనసాగుతున్న సమయంలో పసుల గోపాల్ అనారోగ్యంతో అక్టోబర్ 2-2025 నాడు మరణించడం జరిగింది. అందుకు గాను పసుల సావిత్రి కు 9,98,593 లక్షలు రూపాయల చెక్ ను డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ తో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ జోన్ సీనియర్ డిజిఎం నరేందర్, ఏజీఎం శ్రీనివాస్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా చెక్ ను అందించారు. సీనియర్ డిజిఎం నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత బీమా పొందడం వలన వారి కుటుంబానికి ఆర్థికంగా,భద్రతగా ఉంటుంది. ప్రతి ఒక్కరు జీవిత భీమ కుటుంబ పెద్ద కు కచ్చితంగా తీసుకోవాలని చెప్పడం జరిగింది. పుట్టిన 30 రోజుల నుండి 50 సంవత్సరాల వరకు లోపు ఎవరైనా ఇన్సూరెన్స్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇన్సూరెన్స్ అనేది ప్రతి వ్యక్తికి అవసరం. నువ్వు వయసులో ఉన్నప్పుడు నీ యవ్వనం నిన్ను రక్షిస్తుంది ముసలితనంలో డబ్బు మాత్రం నిన్ను కాపాడుతుంది. అసలు జీవిత బీమా నాకెందుకండీ నాకు?




తరగని ఆస్తిపాస్తులు ఉన్నాయి. మాకేమన్నా అయినా మా వాళ్ళు వాటితో బ్రతికేస్తారు అని అనుకుంటున్నారా? మనిషి మంచిగా ఉన్నంతవరకే కుటుంబం బావుంటుంది. ఇంటి యజమాని అనుకోకుండా చనిపోతే అప్పుడు గుర్తు చేస్తారు ఏమైనా పాలసీలు కట్టారా లేదా అని కాబట్టి ప్రతి ఒక్కరూ ఎక్కడ ఇన్వెస్ట్మెంట్ చెయ్యాలి అనేది ఆలోచన చేయాలి కాబట్టి ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్,డివిజినల్ మేనేజర్ సత్యనారాయణ, బిడియం, రామచందర్, బీడియం వినయ్ కుమార్, మమత, బి ఆనంద్ కుమార్, ముక్కు .గోపాల్, డెవలప్మెంట్ ఆఫీసర్ కావలి నరసింహులు, అనంతరెడ్డి, నాగని కుమార్, సిహెచ్ సురేష్, పోచయ్య, రజిత, భరత్ కుమార్, కే నరేష్, చెంద్రశేఖర్ విష్ణురెడ్డి, జి సిద్ధార్థ, వై శ్రీశైలం, అనురాధ, సి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం లో ఘనంగా డివిజన్ చిత్తారమ్మ దేవి జాతర ప్రారంభం





- చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలి
- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 - గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. ...చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ బాల్ రాజ్, కమిటీ సభ్యులు నర్సింహ ల, శంకర్ రెడ్డి, వంశీ గౌడ్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

**చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం గల అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రఖ్యాతగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా ఈరోజు ముఖ్యమైన అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పేదల కొంగుబంగారమైన ఆ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని దీవెనలు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు, అదేవిధంగా పోలీసు అధికారులు మరియు మున్సిపల్ అధికారు చేసిన ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు, అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణమంతా భారీ సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతుంది, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటూ,తమ మొక్కులను చెల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సలహాదారు కూన శ్రీనివాస్ గౌడ్, ఇతర సభ్యులు బాలరాజు, నరసింహ, ఇంద్రసేన గుప్తా, బుచ్చిరెడ్డి, పెంట రెడ్డి, గౌరిశెట్టి శివ, సత్తయ్య ఇంద్రసేనారెడ్డి, మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**భక్తుల కొంగు బంగారమైన చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం గల అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రఖ్యాతగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా ఈరోజు ముఖ్యమైన అమ్మవారి జాతర సందర్భంగా పూజ కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పేదల కొంగుబంగారమైన ఆ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని దీవెనలు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు,అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణమంతా భారీ సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతుంది, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటూ,తమ మొక్కులను చెల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సభ్యులు బాల రాజు, ఇతర సభ్యులు మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర మహోత్సవలు**

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారం పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించు కున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి - భీమ్ భరత్

- ఏ ఐ సి సి సెక్రటరీ విశ్వనాథం గారు హాజరయ్యారు..
- వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
- పేదల కడుపు నింపే ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదు
- చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాలతో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకమునకు నిరసనగా రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామమునందు పెద్ద ఎత్తున రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు/రాష్ట్ర టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహా రెడ్డి గారి అధ్యక్షతన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏ ఐ సి సి సెక్రటరీ విశ్వనాథం , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , తోల్కట్ట శంకర్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ,తోల్కట్ట మాజీ సర్పంచ్ సత్య నారాయణ



, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల కృష్ణ రెడ్డి , శ్రీపాల్ రెడ్డి , మహిపాల్ రెడ్డి , నరేందర్ గౌడ్ చేవెళ్ళ చేవెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , చేవెళ్ళ మాణిక్యం , చేవెళ్ళ మార్కెట్ డైరెక్టర్ హనీప్ భాయ్ , తోల్కట్ట సత్య నారాయణ , రెడ్డి పల్లీ దయానంద్ గౌడ్ , చంద్ర శేఖర్ , సేవదల్ అధ్యక్షులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ సెల్, అధ్యక్షులు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ విభాగ అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టారు.

# వనస్థలిపురంలో ఘనంగా రావూస్ వీట్ గ్రాస్ జ్యూస్ & స్ప్రౌట్స్ సెంటర్ ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జనవరి 25):**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ జయశంకర్ పార్క్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రావూస్ వీట్ గ్రాస్ జ్యూస్ & స్ప్రౌట్స్ సెంటర్ ను కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వనస్థలిపురంలో ఇలాంటి స్టోర్ ను ప్రారంభించినందుకు నిర్వాహకుడు టి. ప్రహ్లాద్ రావుకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..నేటి యాంత్రిక జీవనంలో ప్రకృతి ప్రసాదించిన ఆహారపు అలవాట్లే మనల్ని రక్షిస్తాయని, అందులో గోధుమ గడ్డి రసం అగ్రస్థానంలో ఉంటుందన్నారు. నిర్వాహకుడు టి.ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో కల్తీ ఆహారం, పెరిగిన ఒత్తిడి వల్ల చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వీటన్నింటికీ గోధుమ గడ్డి రసం ఒక అద్భుతమైన విరుగుడు అని తెలిపారు. దీనిని 'గ్రీన్ బ్లడ్' (పచ్చని రక్తం) అని కూడా పిలుస్తారు. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి, రక్తాన్ని శుద్ధి చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు.షుగర్ (మధుమేహం), బీపీ, జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు చర్మ వ్యాధులను తగ్గించడంలో ఇది ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలియజేశారు.ఎటువంటి రసాయనాలు వాడకుండా, సేంద్రీయ పద్ధతిలో పెంచిన 7 రోజుల వయసున్న గోధుమ గడ్డి నుండి మాత్రమే తాజా రసాన్ని తీసి



వినియోగదారులకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కేవలం 20 రూపాయలకే ఒక గ్లాసు తాజా జ్యూస్ లభిస్తుందని సెంటర్ నిర్వాహకుడు ప్రహ్లాద్ రావు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుడు ప్రహ్లాద రావు సూచించారు. ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేసిన స్థానికులకు ఉచితంగా జ్యూస్ పంపిణీ చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యాన్ని ఇచ్చే ఇటువంటి కేంద్రాలు మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..ఆకర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లని మహేష్ కుమార్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి 77వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా హఫీజ్ పెట్ మియాపూర్ ఆకార్ అసోసియేషన్ న్యూస్ పేపర్ అధ్యక్షులు మల్లని మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహాను భావులు ప్రాణ త్యాగం వల్ల మన దేశానికి స్వతంత్రం వచ్చిందని దేశానికి స్వతంత్ర ఎంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని స్వామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 76 ఏళ్ళు పూర్తి చేసుకొని 77వ సంవత్సరంలో అడుగు పెడుతున్నామని అన్నారు. వారి త్యాగాలను సేవలను స్మరించుకుంటూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు చదువు తో పాటు, సామాజిక విలువలు కూడా ఎంతో అవసరం

- మాజీ మంత్రి హరీష్ రావు
- లారస్ ఇంటర్నేషనల్ స్కూల్ 15 వ వార్షికోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 295 డివిజన్ భౌరంపేట్ లోని లారస్ ఇంటర్నేషనల్ స్కూల్ 15 వ వార్షికోత్సవం లో మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరియు మేడ్చల్ జిల్లా దీ=హా పార్టీ అధ్యక్షులు, ఎంఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ముఖ్య అతిథిలుగా పాల్గొని, దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారిని స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, సామాజిక విలువలు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లలను భావి తరాలకు ప్రయోజకులుగా తీర్చి దిద్దే ప్రాధాన్యత ఉపాధ్యాయులకు ఎంత ఉందో , తల్లిదండ్రులకు కూడా అంతే ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా కుటుంబ బాధ్యలతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి మేడ్చల్ జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్ , నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ ధనరాజ్ యాదవ్ , దుండిగల్ మున్సిపల్



మాజీ కౌన్సిలర్లు శంభిపూర్ కృష్ణ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి , రంగరాయ ప్రసాద్ , మురళీ యాదవ్ , సంతోష్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్స్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నీలగిరి వార్త( జనవరి 25):**

చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా బి.యన్.రెడ్డి నగర్ , సిరిగిరిపురం లో ఏర్పాటు చేసిన హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్స్ క్లినిక్‌ను స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ప్రారంభించిన అనంతరం, ఆయన అక్కడ ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బి.యన్.రెడ్డి నగర్ లో అత్యాధునిక సౌకర్యాలతో చిల్డ్రన్స్ క్లినిక్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. వారు మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందేలా యాజమాన్యం కృషి చేయాలన్నారు. అనంతరం నిర్వాహకుడు డా. రాహుల్ సామల మాట్లాడుతూ.. తమ క్లినిక్ లో శిశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక విభాగం, అత్యవసర చికిత్స అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక ప్రజలు దూర ప్రాంతాలు వెళ్లే పనిలేకుండా క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తుర్కయంజాల్ లో ఘనంగా హెయిర్ అడ్డా సెలూన్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 25):**

తుర్కయంజాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హెయిర్ అడ్డా సెలూన్ షోరూంను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొత్తకుర్మ సత్తయ్య, హెయిర్ అడ్డా స్టూడియో బోర్డ్ మెంబర్ విజయ్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి సెలూన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ..తుర్కయంజాల్ లో అత్యాధునిక వసతులతో వీరు సెలను ను ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వారు వ్యాపార రంగంలో మరింత ఎదిగి మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. నిర్వాహకుడు ఈగ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మా షోరూంలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రొడక్ట్స్ మరియు అత్యాధునిక పరికరాలను ఇక్కడ ఉపయోగిస్తున్నాము. ముఖ్యంగా చర్మం మరియు జుట్టు సంరక్షణ కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశామన్నారు. మా వద్ద ఉన్న హెయిర్ స్టైలిస్టులు మరియు బ్యూటీషియన్లు ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో శిక్షణ పొందిన వారు. ప్రతి కస్టమర్‌కు వారి వ్యక్తిత్వానికి తగ్గట్టుగా పర్సనలైజ్డ్ సేవలు అందించడం మా ప్రత్యేకత అని తెలియజేశారు. నేటి కాలంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ తమ ఆహార్యం పట్ల సమానమైన శ్రద్ధ చూపుతున్నారని.. అందుకే అందరికీ ఒకే చోట



సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దామన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల సేవలపై రాయితీ కల్పిస్తున్నట్లు నిర్వాహకుడు ప్రకటి ంచారు. స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుడు ఈగ విజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సిబ్బంది, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వంగ మధుసూదన్ రెడ్డి అకాల మరణం పట్ల విచారణ వ్యక్తం చేసిన మధుయాస్కీ గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త**

అకాల మరణం పొందిన చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారి భౌతికకాయనికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాళులర్పించారు. కర్మన్ఘాట్ లోని వారి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాడే మోసిన మధుయాష్కి అంతిమయాత్రలో పాల్గొన్నారు. భూపేష్ గుప్తా నగర్లోని స్మశాన వాటికలో జరిగిన దహన సంస్కారాల్లో పాల్గొని.. ఆత్మీయ సోదరుడు మధుసూదన్ రెడ్డి గారికి తుది వీడ్కోలు పలికారు.



# సూర్యాపేటలో జనసేన పార్టీ బలంగా ఉంది

- జనసేన పార్టీలో భారీగా చేరికలు
- జనసేన నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వరికుప్పల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం జమ్మిగడ్డ లో జిల్లా జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జనసేన పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఒక జనసేన కార్యకర్త 100 మందితో సమానమని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ సూర్యాపేట జిల్లాలో అన్ని మున్సిపాలిటీలో పోటీ చేస్తుందని అన్నారు. 2014 లో నల్గొండ జిల్లా ఎంపీగా పోటీ చేశానని స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుస్తామని తెలిపారు. సూర్యాపేట జమ్మిగడ్డ లో జిల్లా జనసేన పార్టీ నాయకులు ఏవి



రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమైన విషయమని అన్నారు. పలు పార్టీల నుండి జనసేన పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట పిఓసి రామగిరి శివ సాయి, అనుమియా, శంకర్ నాయక్, రవి, ప్రసాద్, తేజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కల్యాణ మహోత్సవం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 25:**

గట్టుప్పల్ మండల కేంద్రం లో శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం లో 48వ వార్షిక ,బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ పార్వతి పరమేశ్వర భావనాఋషి భద్రవతి ల కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా,వేద పండితులు పాపయ్య శర్మ, సుధాకర్ శర్మ, వెంకటరమణ శర్మ,పవన్ కుమార్ శర్మ, శివానందం, విద్యాసాగర్, లక్ష్మీనారాయణ శర్మ , శివ నారాయణ శర్మ, ప్రదీప్ శర్మ,రిషికేష్ శర్మ,ఆశ్రిత్ అయ్యగారు మంత్రోచ్ఛారణతో కన్నుల పండువగా జరిగింది.కళ్యాణ మహోత్సవం లో గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, దేవాలయ చైర్మన్ అవ్వారి శ్రీనివాస్, పాలకవర్గం గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు.



# ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు బ్లాంకెట్స్ స్వెటర్స్ పంపిణీ

**డిండి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అందులో భాగంగా ప్రభుత్వం అందించిన బ్లాంకెట్స్ స్వెటర్స్ లను అందించడం జరుగుతుందని డిండి హెచ్ డబ్ల్యు ఓ నాగరాజు తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహము డిండి నందు ప్రభుత్వం ద్వారా అందజేయబడిన బ్లాంకెట్స్ మరియు స్వెటర్స్ విద్యార్థులకు ఆదివారం డిండిసర్పంచ్ నల్లగంతుల రవి చేత వసతి గృహ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు ఆనందంతో ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపినారు.



# జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ

**దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో మీనాక్షి చౌరస్తా నుండి బస్టాండ్ వరకు పాఠశాల విద్యార్థులు పట్టణ వివిధ స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో కలిసి బస్టాండ్ వద్ద ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా దేవరకొండ తాసిల్దార్ మాట్లాడుతూ ఎన్. మధుసూదన్ రెడ్డి ఓటు వజ్రాయుధమని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. భారతదేశంలో కోటీశ్వరుడుకైనా సామాన్య పౌరుడికైనా ఒకే ఓటు ఉంటుందని ఓటు యొక్క విలువను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా సరైన నాయకున్ని ఎన్నుకునేటువంటి అవకాశం ఉంటుందని తెలిపారు. వచ్చిన ఓటును ప్రతి ఒక్కరు ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం లో ఓటు ఎంతో విలువైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహన్,గోవిందు కొండయ్య, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, జిల్లా అధ్యక్షుడు బండి నరేష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, రావిరాల మహేందర్, రెవిన్యూ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వేదాంత భజన మందిరం వద్ద రథ సప్తమి వేడుకలు

- సూర్య ప్రభ వాహనంపై ఊరేగిన శ్రీ రాముడు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

రథసప్తమి పర్వదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారు వద్ద గల వేదాంత బజన మందిరం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు సూర్య భగవానుని కి నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు నైవేద్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య పారాయణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు చదివి వినిపించారు. అనంతరం పూలతో అలంకరణ చేసిన సూర్యప్రభ వాహనంపై శ్రీరామచంద్రుని కోలాట బృందాలతో వేడుకగా పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, శీలా శంకర్, సోమా సుమన్, చిత్తలూరి శ్రీధర్ , గడ్డం వెంకన్న, దంతాల సందీప్, కక్కిరేణి విజయ్, ఓరుగంటి శేఖర్ , ఆలయ అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు







# బొల్లం వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి

- క్షమాపణ చెప్పకుంటే నియోజకవర్గంలో తిరగనివ్వం.వరప్రసాద్ రెడ్డి హెచ్చరిక......- అభివృద్ధిపై ఎక్కడికైనా చర్చకు సిద్ధం.......- నువ్వు చేసిన అన్యాయాలు అక్రమాలపై గుడిబండకు రా తేల్చుకుందాం......
- తప్పుడు కూతలు కూస్తే పొలిమేరం దాటిస్తాం ఖబడ్దార్ బొల్లం....
- కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి....

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 25

మునగాల:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ విజ్ఞతకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంఆయన నివాసంలో సర్పంచులు,నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటు వంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. 60 వేల ఓట్లతో ఓడిపోయిన సిగ్గు రాలేదని తక్షణమే ఆయన బహిరంగ



క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలో బొల్లంను అడుగడుగునా అడ్డుకుంటామని, ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతా యని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని నువ్వు చేసిన అన్యాయాలు, అక్రమాలపై చర్చించేందుకు గుడిబండకు రా తేల్చుకుందామని సవాల్ విసిరారు. మరోసారి తమ అభిమాన నాయకులపై తప్పుడు కుతలు కుస్తే పొలిమేర దాటించి కొడతమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచుల పోరం అధ్యక్షులు కొత్త గురవయ్య, సీనియర్ నాయకులు భాష బోయిన భాస్కర్, సర్పంచులు పాలిక సురేష్, మందుల నాగయ్య, లిక్కీ గురవమ్మ, బాబ్జి, హాజీ, శరభయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరసింహపురం గ్రామంలో కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన ప్రముఖవైద్యులు జాస్తి సుబ్బారావు

- స్వచ్ఛంద సంస్థలు శస్త్ర చికిత్స శిబిరాలను ప్రజలకు అందుబాటులో ఉచితంగా ఉంచడం భినందనీయం
-గ్రామ ప్రజలకు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆరోగ్య శిబిరాలను నిరంతరం ఏర్పాటుచేస్తాం
- మా గ్రామప్రజలకు వైద్యం అందుబాటులో ఉండడమే మా లక్ష్యం- గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 25

మునగాల:స్థానిక నరసింహపురం గ్రామంలోని ప్రాథమికపాఠశాలలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ మరియు కోదండ రామస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో కంటి శస్త్రచికిత్స శిబిరం లో. 250 మంది హాజరై వారిలో 100 మంది కంటి శస్త్ర చికిత్సకు ఎంపికైనారు వారికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు మంగళవారము మరియు బుధవారం ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు నిర్వాహకులు మరియు గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ తెలియజేశారు.ఈసందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ,భవిష్యత్తులో ఇంకా ఇలాంటి సేవాకార్యక్రమాలు స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో, నిరంతరం కొనసాగిస్తానని వారికి అవసర మైన సహకారంఅందిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం,స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటామని అన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ డాక్టర్ సుబ్బారావు గారు స్వచ్ఛంద సంస్థల శస్త్ర చికిత్స శిబిరాలు ప్రజలకు అందుబాటులో ఉండడం వారికి సర్జరీలు ఉచితంగా చేయించడం అభినందించిన తగ్గ కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రతి ఒక్కరూ అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని,వేల రూపాయలు ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్లను లయన్స్ క్లబ్ వారు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకుల్ని అభినందించారు. అలాగే గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ ,గ్రామ అభివృద్ధితోపాటు,ప్రజలఆరోగ్యం కోసం.ఇలాంటి స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని.ప్రజలకు అవసరమైన సేవలు అందించడం శుభ పరిణామం అని అన్నారు, అలాగే ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి. వేమూరి సత్యనారాయణ,ను ఆదర్శంగాతీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో. కట్టకొమ్ముగూడెం సర్పంచ్ వేమూరి సతీష్,ఆర్లెగూడెం సర్పంచ్ గొర్రె సమతనాగరాజు, నర్సింహాపురం గ్రామ ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, పాలకవర్గ సభ్యులు. లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కంటి నిర్వాహకులు స్వాతి, సిబ్బంది మరియు స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి. చారుగండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి







కిట్టు, యాదా సుధాకర్,వంగవీటి రంగారావు, కొండ్లె రవికుమార్, బొగ్గారపు రామ్మూర్తి, పైడిమర్రి సుధాకర్, చీదళ్ల హనుమంతరావు, పత్తి నరేందర్, దేవరశెట్టి శంకర్రావు, గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన 34 వ వార్డు కు చెందిన మైనారిటీ నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి ముస్లింల సంక్షేమాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తోందని ఏఐసిసి సభ్యులు రాశీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ సెక్యూలర్ పార్టీ అని,మన పార్టీ మైనారిటీలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృధిని ప్రజలు చూస్తున్నారని,ఈ అభివృద్ధినే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాక మైనారిలంతా ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 34 వ వార్డులోని మాజీ కౌన్సిలర్ యూసఫ్ తో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ల సమక్షంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ ఆధ్వర్యంలో చేరగా సర్వోత్తమ్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్,సాజిద్ నీడ్స్,ఖాజా యూసుఫుద్దీన్, ఖమ్రుద్దీన్,ఇమానుద్దీన్, శంసోద్దిన్, ఇమ్రాన్,అంతయ్య, అబ్దుల్లా,అహ్మద్,బాబర్,మీరా సాహెబ్ తదితరులు ఉన్నారు.



# మునగాల జిల్లా పరిషత్ పాఠశాల నందు,వా.వా.జ బ్యాచ్,2013=2014పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గుర్తు చేసుకున్న అలనాటి జ్ఞాపకాలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 25

మునగాల:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 2013 14 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారికి సన్మానం సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధ్యాయులను మర్చిపోకుండా ఇలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కి ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమానికి విద్యార్థులు హాజరయ్యారు.



2013-14 10TH BATCH ZPHS MUNAGALA

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,లను విమర్శించే స్థాయి నీకులేదు" ఖబర్దార్ బొల్లం మల్లయ్యయాదవ్"

- "కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి25

మునగాల:మండలకేంద్రములో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, నిన్న ,మన ప్రియతమనాయకులు ఉత్తమ్ పద్మావతీ, పై మరియు కాంగ్రెస్ పార్టీ పైచేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మంత్రి ఉత్తమ్,పద్మావతి,దంపతులపై విమర్శించే స్థాయి నిది కాదు అని దళిత బంధుపై గోల్మాల్ చేసి అప్పుడు అధికారంలో ఉండి దళితులను మోసం చేసి ఇప్పుడు అధికారం పోయినాక దళిత బిడ్డలు గుర్తుకొచ్చారా,ఖబర్దార్ బొల్లం మల్లయ్య యాదవ్,ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకో వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఓడిపోవడం తథ్యశీ అని హెచ్చరించారు, నిరసన కార్యక్రమం మరియు బస్టాండ్ సెంటర్లో బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీనాయకులు ఉప్పల జానకి రెడ్డి, గన్నా నరసింహారావు, సర్పంచులు సుంకర పిచ్చయ్య ,అమరబోయిన మట్టయ్యయాదవ్, గ్రామశాఖ



అధ్యక్షులు కొమ్ముఈధారావు, ఉపసర్పంచ్ కాసర్లవెంకట్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్,పనస విజయ్, సోమ పంగు గోపి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి,గుండునాగేశ్వరరావు, అంజయ్య ,గిరి,రవి, ఎల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎలక్షన్స్ డే సందర్భంగా త్రిపురారం మండలంలో ర్యాలీ

నీలగిరి వార్త/ జనవరి 25/ మిర్యాలగూడ

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా త్రిపురారం ఎమ్మార్వో ఆఫీస్ పరిధిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వినూత్న హాస్పిటల్ నందు కార్డియాలజి విభాగం ప్రారంభం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పేద ప్రజలకు అతి తక్కువ ధరలో మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వినూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆదివారం కార్డియాలజి (గుండె) విభాగంను ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కాలంలో హృద్రోగ సమస్యలు ఎక్కువవుతున్నాయని ముందుగానే గుండె జబ్బులను గుర్తించడానికి టుడిఈకో,ఇసిజి పరీక్షల ద్వారా గుర్తించి ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. వినూత్న హాస్పిటల్ లో గుండె విభాగం ను ఏర్పాటు చేయటం శుభపరిణామమని అన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ గతంలో గుండె జబ్బులు వస్తే హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు వెళ్లేవారని ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా సూర్యాపేట ఆరోగ్యవంతమైన సమాజంగా, మెడికల్ హబ్ గా ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎప్పుడు వైద్య పరంగా సపోర్ట్ గా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ నేటి నుంచి పది రోజుల



వరకు ఓపి, గుండె పరీక్షల మీద 50% తగ్గింపు ఉంటుందని గుండె జబ్బులతో బాధపడేవారు, గుండె పరీక్షలను చేయించుకోవాలనుకునేవారు, ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ దాండ్గే, వినూత్న సూపర్ స్పెషాలిటీ గుండె విభాగం నిపుణులు డాక్టరు సింహాచల వరప్రసాద్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ రిజ్వాన్ అహ్మద్, డాక్టర్ మీలా సందీప్, వినూత్న హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు నగేష్, మధుకర్, కమలాకర్, మల్లారెడ్డి, జి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారిన అంబులెన్స్

- మండలంలో అందని అంబులెన్సు సేవలు....- పేరుకి మాత్రం మండలానికి సేవలు మాత్రం బయటకు,!!!!.......

**అన్నపురెడ్డిపల్లి జనవరి 25**

**నిలగిరి వార్త న్యూస్:-**

అన్నపరెడ్డిపల్లి గ్రామం & మండలం భద్రాద్రి జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉండే ఒక మారుమూల మండల కేంద్రం, ఏజెన్సీ ప్రాంతం కావడం రవాణా సదుపాయం సరిగా లేక పోవడం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, అత్యవసర పరిస్థితుల్లో ఎటు వెళ్లాలన్న మండల కేంద్రం నుంచి 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు వెలితే కానీ సరైన వైద్యం అందని పరిస్థితి అటువంటి పరిస్థితుల్లో మండల కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్ సరిగా అందుబాటులో లేకపోవడం పక్క మండలం నుంచి అంబులెన్స్ రావాలని చెబుతున్నారు, ఇటీవల నాలుగు ఐదు వాహన ప్రమాదాల క్షతగాత్రులు అంబులెన్స్ సేవలు అందక చనిపోవడం జరిగింది,ఈ శనివారం రాత్రి జానకిపురం గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం దికొట్టడం వల్ల భార్యాభర్తలు తీవ్ర గాయాలు పాలవుగా అంబులెన్స్ అందుబాటు లేకపోవడంతో చంద్రుగొండ నుంచి అంబులెన్స్ వచ్చి క్షతగాత్రులను హాస్పిటల్కి తీసుకువెళ్లిన అప్పటికే తీవ్ర గాయాలైన నరసింహారావు అనే వ్యక్తి మరణించడం జరిగింది,ఈ విషయమై అంబులెన్స్ సిబ్బందికి వివరణ అడగగా కొత్తగూడెం హాస్పిటల్ నుంచి వరంగల్ ఖమ్మం హాస్పటల్ కు క్షతగాత్రులను తరలించడం కొరకు వెళ్లడం జరుగుతుందని అందుకనే 108 అంబులెన్స్అందుబాటులో లేదని తెలియజేశారు,మారుమూల గిరిజన ప్రాంతం 2500 పైచిలుకు విద్యార్థులు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రలో వసతి గృహాల్లో చదువును అభ్యసిస్తున్నారు ఎప్పుడు ఎటువంటి అవసరం వస్తుందో తెలియని పరిస్థితి ఉంది గతంలో కూడా



బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవ్వగా 20 మంది పిల్లలు అస్వస్థకు గురయ్యారు అప్పటి ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు మూడు అంబులెన్స్ లను పిలిపించి దగ్గరుండి క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడంలో సహాయం చేశారు, కావున మండల కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ ను దూర ప్రాంతాలకు పంపకుండా మండల కేంద్రంలో గల ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని ప్రభుత్వ అధికారులను ప్రజలు కోరడం జరిగింది.

# గోగువారి గూడెం వాసి కి అరుదైన అవార్డు

-తెలుగు వెలుగు సాహితీ వేదిక ఇండియన్ ఐకాన్ నంది పురస్కారం

-అభినందనలు తెలిపిన చిన్ననాటి మిత్రులు సంక్రాతి లక్ష్మారావు, మైలపల్లి వెంకటేశ్వర్లు,

**నీలగిరి వార్త/ వరంగల్ / జనవరి 25**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల్ గోగువారిగూడెం గ్రామానికి చెందిన బంధన కంటి ద్రోణాచారి కి పురోహిత రంగంలో విశేష కృషి చేసినందుకు గానుతెలుగు వెలుగు సాహి తి వేదిక, విజయదారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహానంది పురస్కారం ఆదివారం నాడు వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన అవార్డు వేదికలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, యూట్యూబ్ స్టార్ ఆర్ఎస్ నంద సమక్షంలో అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ మరింత సమాజానికి సేవ చేస్తానని అన్నారు. అవార్డు వచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు సంక్రాంతి లక్ష్మారావు, మైలపల్లి వెంకటేశ్వర్లు, అయినంపూడి నరసిమ్మ రావు,హర్షం వ్యక్తం చేశారు.




# మేడారం శ్రీ సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకున్న

- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అడవి తల్లి ఒడిలో, జంపన్న వాగు ఒడ్డున వెలసిన శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి వరంగల్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని తల్లులను కోరుకోవడం జరిగింది.అడవిబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపాలైన సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకోవడం గర్వకారణమని ఈ సందర్భంగా గంట రవికుమార్ తెలిపారు. మేడారం జాతర గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.



# మేడారం జాతరలో భద్రతకు సీటీఎంఎస్ రిస్ట్ బ్యాండ్లు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారం జాతరలో భద్రతకు సీటీఎంఎస్ రిస్ట్ బ్యాండ్లు తెలంగాణ : మేడారం సమ్మక–సారలమ్మ జాతరలో చిన్నపిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల భద్రత కోసం 'చిల్డ్రన్ ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్' (సీటీఎంఎస్) రిస్ట్ బ్యాండ్లను ఉపయోగించనున్నారు. వొడాఫోన్–ఐడియా సహకారంతో రూపొందించిన ఈ క్యూఆర్ కోడ్ ఆధారిత రిస్ట్ బ్యాండ్లను డీజీపీ శివధర్ రెడ్డి ఆవిష్కరించారు. జాతర రద్దీలో తప్పిపోయే వారిని వెంటనే గుర్తించి, కుటుంబసభ్యుల వద్దకు చేర్చేందుకు ఇవి ఉపయోగపడతాయని డీజీపీ తెలిపారు.




# సి.ఐ.ఎస్.ఎఫ్.కేంద్ర బలగాలలో ఉద్యోగానికి ఎంపికైన తాడువాయి గ్రామవాసి ముంజలగోపి

- యువతకు మొబైల్ వద్దు మైదానం ముద్దు"

డ్రగ్స్ ను అరికడదాం" ఆరోగ్యాన్ని కాపాడుదాం",

- సామాజిక కార్యకర్త మాతంగి అంబేద్కర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**జనవరి 25**



మునగాల:"పేద విద్యార్థి పోలీస్ ఉద్యోగి "కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లో" శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతున్నది" అని జxూఖీ కేంద్ర బలగలా లో భాగం అవుతున్న తాడువాయి గ్రామానికి చెందిన ముంజల గోపి తండ్రి రామదండు గీత కార్మిక వృత్తిలో ఉండి తన ఇద్దరూ కుమారులను చదువు కోసం ఆంద్ర ప్రాంతానికి వెళ్లి గీత కార్మిక ఉపాధి కోసం వలస బాట పట్టి చెమటడ్చి కష్ట పడి చదవటం వలన ఈ విజయం వరించింది అని సామాజిక కార్యకర్త మాతంగి అంబేద్కర్ అన్నారు ఈ విజయంలో తన నాయనమ్మ తాత కీ.శే గురువయ్య,తల్లితండ్రులు,గ్రామస్తులు,స్నేహితులు సహకారం వలనవిజయం పొందటం ఎంతో గర్వకారణం గా ఉన్నది అని ముంజల గోపి ఆనందం వ్యక్తం చేయటం జరిగింది, ఈవిజయం సందర్బంగా సామాజికకార్యకర్త మాతంగి అంబేద్కర్ మాట్లాడుతూ, ఈనాటి యువత "మొబైల్ వద్దు –మైదానం ముద్దు "డ్రగ్స్ ను అరికడుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం "అనే ఆలోచన ఎప్పుడు అయితే యూత్ లో వస్తుందో అప్పడే విజయం సాధించవచ్చు అని అన్నారు.మన గ్రామంలోని యువత ముంజల గోపి,ని ఆదర్శముగా తీసుకొని మరెన్నో విజయాలు అందుకోవాలి అని వారుఅన్నారు.

# మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని వరంగల్ మహిళ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో మేర యువభారత్ వారు నిర్వహించడం జరిగింది.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రమేష్ మేర యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ సంవత్సరం కూడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి 18 సంవత్సరాలు నిండినటువంటి యువ మై భారత్ ఓటర్లను సన్మానించి కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందరు కూడా ఓటు హక్కును వినియోగించుకొని దేశ ప్రగతికి పాటుపడాలని వారు అనడం జరిగింది.అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణ్ నేషనల్ యూత్ అవార్డి ఆకులపల్లి మధు మేరా యువభారత్ ఏ పి ఏ బానొత్ దేవిలాల్ యువ భారత్ వాలంటీర్లు నవిన్ యాదవ్, సురేష్, రాము, మహేష్ ఆఫిస్ యం టీ ఏస్ రాజేశ్వరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# హనుమకొండ లో అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ లో అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ నెల్లికుదురు మండలానికి చెందిన గుగులోతు నవీన్ 2023 నుంచి ఇప్పటి వరకు సుమారు 17 చోరీలకు పాల్పడి, జైలుకెళ్లి వచ్చాడు. సంక్రాంతి సెలవుల సందర్భంగా హనుమకొండ, మట్టెవాడ, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్లలో చోరీలు చేశాడు. ఈనెల 23న హనుమకొండ బస్ స్టేషన్ లో దొంగతనం చేస్తుండగా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 12 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 51 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఇచట కాంగ్రెస్ యువజన నాయకులు ఆది కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాముల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... ఓటు యొక్క విశిష్టత ను వివరించారు. ఓటు వజ్రాయుధం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరసింహారావు. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్ రావు, రవి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఏవివి విద్యార్థుల ర్యాలీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని ఏవివి డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. వాడలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ లో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య బలోపేతంలో ఎన్నికల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ ఓట్లు, ఎన్నికల అంశాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేయు రిజిస్ట్రార్ రామచంద్రం,ఏవివి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జక్కోజు శ్రీనివాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పథకం పేరు మార్పు తక్షణమే ఆపాలి

- చౌటపల్లిలో గ్రామసభ ఎంఎన్ఆర్ఈజీఏ యథాతథ కొనసాగింపుకు తీర్మానం.
- పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఆయూబ్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా పర్వతగిరి మండల పరిధి లోని చౌటపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలతో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ ఆయుబ్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ తీర్మానాలు చేశారు.ఈ సభలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ....

"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కుట్రపూర్వకంగా పేరు మార్చడం ద్వారా రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం గ్రామీణ కూలీల ఉపాధిపై నేరుగా దాడి చేయడమే" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 120 రోజులు పని దినాలను 70 రోజులు కేంద్ర ప్రభుత్వం కేటాయించి అందులో 60 రోజులు మాత్రమే పని దినాలకు డబ్బులు చెల్లిస్తుందని , 50 రోజులు రాష్ట్ర ప్రభుత్వ నికి కేటాయించడంతో రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.గ్రామాల్లో కూలీలకు పని కల్పించకుండా కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.ఉపాధి కూలీలకు పూర్తి పని దినాలు కల్పించాలని, వెంటనే పథకానికి మళ్లీ మహాత్మా గాంధీ పేరు పెట్టాలని, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఏకశిల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ స్పార్క్లింగ్ కార్యక్రమంలో

- ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఏకశిల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పార్క్లింగ్ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ తాను గ్రామస్థాయి నుంచి ఎదిగి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత జీవితాన్ని మలిచేది గురువులేనని పేర్కొన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ మంచి భవిష్యత్తుకు దారి చూపుతున్న ఏకశిల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ యాజమాన్యం గౌరు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, అరెల్లి రవి, మైనారిటీ నాయకులు మహమ్మద్ కమలుద్దీన్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కులు, సంక్షేమమే డబ్ల్యూజేఐ లక్ష్యం

- సమస్యలపై గల్లీ నుండి డిల్లీ వరకు పోరాటం - డబ్ల్యూజేఐ ఖమ్మం సన్నాహక సమావేశంలో ఎన్.ఎస్ రావు- ఏకగ్రీవంగా ఖమ్మం జిల్లా "అడ్ హాక్ " కమిటీ ఎన్నిక

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 25:**

భారతదేశంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, వృత్తిపరమైన గౌరవం కోసం నికరంగా పోరాడుతోంది 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా డబ్ల్యూ జే ఐ (బి ఎం ఎస్ అనుబంధం) మాత్రమేనని యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎస్ రావు అన్నారు. జర్నలిజంలో జాతీయవాద దృక్పథాన్ని, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వృత్తిలో జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వడమే కాకుండా సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం సాగిస్తుందన్నారు. ఆదివారం ఖమ్మంలోని రామాలయం ఫంక్షన్ హాల్లో సీనియర్ జర్నలిస్ట్ ఎం ఏ అన్సార్ పాషా అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. న్యూస్ ఎబ్ సైట్లలో పని చేస్తున్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని ఆందోళనలు సాగించి, సాధించిన ఘనత తమ సంఘానికే దక్కుతుందన్నారు. తమ యూనియన్ కోరిక మేరకే, కేంద్రం న్యూస్ ఎబ్ సైట్లలో పని చేస్తున్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించిందని చెప్పారు. జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వాలని కూడా డబ్ల్యూ జే ఐ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందన్నారు. డబ్ల్యూ జే ఐ భద్రతపైకూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఎన్ ఎస్ రావు చెప్పారు. క్షేత్ర స్థాయిలో పని చేసే విలేకర్లపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం వుందన్నారు. వైద్యులకు తెచ్చినట్లే, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేస్తే, కఠిన శిక్షలు పడేలా "జర్నలిస్టుల రక్షణ చట్టం" తేవాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన మీడియా సిబ్బందిని "ఫ్రంట్ లైన్ వారియర్స్"గా గుర్తించాలని పోరాడి, చని పోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చేయడంలో డబ్ల్యూ జే ఐ ముందుందని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, మీడియా సంస్థల్లో మజీథియా వేతన బోర్డు వంటి సిఫార్సులను అమలు చేయాలనని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని, కోర్టు తీర్పులను సాకుగా చూపిస్తూ కాల యాపన చేయొద్దన్నారు. ప్రస్తుత మీడియా రంగం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం, కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరగడం వంటివి జర్నలిస్టులకు పెద్ద సవాలుగా మారాయన్నారు. వీటికి వ్యతిరేకంగా చట్టపరమైన పోరాటం చేయడంతో పాటు, జర్నలిస్టులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎదిగేలా ఔజీ× ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఔజీ× జాతీయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన నెట్వర్క్ను కలిగి వుందని, ప్రతి రాష్ట్రంలో ఈ యూమియన్ కు శాఖలు ఉన్నాయన్నారు. ఇవి నిరంతరం స్థానిక జర్నలిస్టుల సమస్యలను వింటూ, వాటి పరిష్కారానికి యాజమాన్యాలు, ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నాయని చెప్పారు. ఈ యూనియన్ ఎప్పటికప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను నిర్వహిస్తూ, పారదర్శకమైన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఇదొక జాతీయ జర్నలిస్టుల కుటుంబమని, ఇది ఎప్పుడూ సభ్యుల ప్రయోజనాలను కాపాడుతుందని, వారి న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుందని ఎన్ ఎస్ రావు స్పష్టం చేశారు.




**ఖమ్మం జిల్లా కన్వీనర్ గా గంటెల ఆనంద్**

అనంతరం డబ్ల్యూ జే ఐ ఖమ్మం జిల్లా "అడ్ హాక్" కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు గంటెల ఆనంద్ ఎన్నికయ్యారు. అలాగే, కో కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్టులు యెన్నబోయిన శ్రీనివాస రావు ఎం ఏ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర ఎన్నికయ్యారు. సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు గోగుల నారాయణ రావు, ఖ. ప్రసాద రావు, కట్టేకోల చిన నరసయ్య, పోటు శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డుపల్లి రవీందర్ లను ఎన్నుకున్నారు. అలాగే, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ కె కళ్యాణ్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ సబ్ ఎడిటర్లు, జర్నలిస్టులు, పోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి మండలం లో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్ను రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్"అనే అంశంపై ఈ జాతీయ సదస్సు మార్చి 6,7 తేదీల్లో నేలకొండపల్లి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరగనుంది. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల నుంచి ప్రముఖులు ముఖ్య అతిథులు, వక్తలుగా పాల్గొని పత్ర సమర్పణ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, అకాడమిక్ కోఆర్డినేటర్ మరియు సదస్సు సంచాలకులు డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నారాయణస్వామి మరియు కళాశాల పూర్వ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక వేత్త మియపురం శ్రీకాంత్ చారికి 'మహానంది' అవార్డు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సామాజిక సేవా రంగంలో విశేష కార్యక్రమాలు నిర్వహించిన వరంగల్ పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన సామాజికవేత్త మియపురం శ్రీకాంత్ చారి ప్రతిష్టాత్మక మహానంది అవార్డు అందుకున్నారు . స్వామి వివేకానంద , నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల -2026 సందర్భంగా హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విజయధారి ఫౌండేషన్, శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి, కాళోజి తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్, తెలుగు వెలుగు సాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలను ఆదివారం ప్రధానం చేశారు. ఎన్నో సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించిన మియపురం శ్రీకాంత్ చారిని మహానంది అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపకుడు శాంతి కృష్ణ మాట్లాడుతూ కరోనా ముందు నుంచి ఇప్పటివరకు ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టిన శ్రీకాంత్ చారిని అభినందించారు. ఆయన చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రహంశించారు. చిన్న వయసులోనే సామాజిక దృక్పథం కలిగి, విశిష్ట సేవలందించిన ఆయనను కొనియాడారు. ఇప్పటికే పలు పురస్కారాలు అందుకున్న శ్రీకాంత్ ను యువత ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవలో పాల్గొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. తెలుగు వెలుగు సాహితి వేదిక నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్, శాంతి కృష్ణ, పొన్నేకంటి శ్రీనివాస్, యూట్యూబ్ స్టార్ ఆర్ఎస్.నంద తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, ఫాండిచ్చేరి నుంచి వచ్చి హాజరైన పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

## - ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాలు ఆర్థిక సహాయం

**కల్వకుర్తి జనవరి 25 నీలగిరి వార్త**

కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామం మృతురాలు కుటుంబాలు మందుల ఈదమ్మ బార్య జాంగీర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలా శేఖర్ గౌడ్,వీరపాకుల నాగరాజు,మల్లేష్, పరశురాములు,తిరుపతి,రాజు, ఆంజనేయులు, నారాయణ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# VB G RAM G పథకం పై ప్రతిపక్షాలు దృశప్రచారాన్నీ తిప్పికొట్టాలి : పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో ఎదీ-+ =ూవీ + (వికసిత్ భారత్ రోజ్ గార్) అజీవిక మిషన్ గ్రామీణ్ పథకం 2005 చట్టం పార్లమెంట్ లో ఆమోదం పొందినందుకు బిజెపి నేలకొండపల్లి మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశం లో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతు ఈ చట్టం ఉపాధి కార్మికులకు ఒక వరం అన్నారు, ఈ పథకం ద్వారా ఉపాది కార్మికులకు 125 రోజులు ఉపాధి హామీ లభిస్తుందని అన్నారు, అంతేకాక నిర్ణిత సమయంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నింబంధనను మరింత బలోపేతం చేశారు, మరియు వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం చెల్లించే నింబంధన ఉంటుందని అన్నారు, ఈ చట్టం కింద 50 శాతం పనులను నేరుగా అమలు అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు, అంతేకాక ఈ చట్టం ద్వారా చెరువులు పాఠశాలలు, ఆస్పత్రులు,అంగన్వాడీలు , రోడ్లు, కాల్వలు, షెడ్లు, ఇతర అవసరమైన మౌలిక సదుపాయల నిర్మాణ పనులు చేపట్టనున్నారని అన్నారు, ఇంకా ఈ చట్టం వ్యవసాయ అవసరాలను కూడా పరిగణలోకి తీసుకుంటుందని ,125 రోజుల ఉపాధికి హామీ ఇస్తూనే ఆయా రాష్ట్రాల ను బట్టి పంట సమయంలో సంవత్సరం లో 60 రోజుల కాలానికి పథకం సంబంధిత పనులను నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు, ఈ పథకం అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకతను పెంచుతుందని అన్నారు, ఈ పథకం పై ప్రతిపక్షాలు చేస్తున్న దృశప్రచారాన్నీ బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త తిప్పికొట్టాలని , వాస్తవాలని వివరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవింద రావు, కన్వీనర్, కో కన్వీనర్, సూరేపల్లి జ్ఞానరత్నం, కొదమగండ్ల స్వామి దాస్, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్,కాళంగి వెంకటేశ్వర్లు , పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి,దేశబోయిన వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.



# మానవ సమాజ వికాసానికి విలువైన వనరు విద్య

- సోషలిస్టు సమాజం ద్వారానే విద్య సామాజికీకరణ- పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు

**ఖమ్మం, నేలగిరి వార్త ప్రతినిధి జనవరి 25:**

దేశంలో కుల,మత, ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా మానవ సమాజ వికాసానికి విలువైన వనరుగా విద్య ఉపయోగపడాలని, అలాంటి విద్య సోషలిస్టు సమాజం ద్వారా మాత్రమే సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు మూడవరోజు కొనసాగాయి.ఈ సందర్భంగా జరిగిన విద్య గోష్టి లో "విద్యారంగం సంక్షోభం"అనే అంశాన్ని ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు-విద్యార్థుల కర్తవ్యాలు" అనే అంశాన్ని సామాజిక వేత్త డి.పాపారావు లు బోధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ద్వారా ప్రశ్నించే తత్వాన్ని, మానవీయ నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల విజ్ఞానం సమాజ అవసరాలు నెరవేర్చేదిగా ఉండాలని కోరారు. విద్య రంగంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా సమాజంలో సామాజిక ,ఆర్థిక, అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దృక్పథం కలిగి ఉండాలని విద్యార్థి, యువతకు పిలుపునిచ్చారు.పాపారావు మాట్లాడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేకతను కలిగి ఉండటమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా కు తాకట్టు పెట్టిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేరంగా




సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను ఉదృతం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. అనంతరం పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కారయ్యదర్శి ఎస్.అనిల్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. "ప్రణాళిక -నిబంధనవళి" రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో పి.డి. ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ఎం.నరేందర్, ఎస్. రాకేష్, సహాయ కార్యదర్శులు ఎం.సాయి, కర్క గణేష్, జి.సురేష్, వి.వెంకటేష్, రాష్ట్ర నాయకులు బి.అజయ్, అలవాల నరేష్, ట.లక్ష్మణ్, ఎల్. అనిల్, అంగిడి కుమార్, మునిగేల శివప్రసాద్, అషూర్, వి. కావ్య, దీక్షిత, గుమ్మడి చైతన్య,పి.అనూష, సీతారాం, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి భక్తరామదాసు జయంతి ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిమండలం లో జరుగుతున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన రామదాసు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి ఎంతో ప్రసిద్ధ గాంచిన ప్రాంతం అన్నారు. ఏన్నో కష్టాలు పడి భద్రాచలం లో రామలయాన్ని నిర్మించిన గొప్ప భక్తులు భక్తరామదాసు అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం రామలయాన్ని 35 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు.భద్రాచలం ని అయోధ్య రామమందిరం లాగా తీర్చుదిద్దుతామన్నారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, బచ్చలికూరి నాగరాజు,జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల హనుమంతరావు ,యడవల్లి నాగరాజు, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడి బోయిన వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీలత , శ్రీనివాస్ సింగ్ , కోడి రెక్కల వినోద్ , కూరాకుల నాగేశ్వరరావు, శ్యామల కోటేశ్వరరావు , సోమనబోయిన సాయి నవీన్ యాదవ్ , కాసాని సందీప్, గొలుసు పవన్ కైలాస గోపి ,కడియాల నరేష్,గట్టిగుండ్ల విజయ్,సోమన బోయిన సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలో విస్తృత స్థాయిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.బల్దియా కార్యాలయం నుండి ఐఎంఈ హాల్ వరకు ర్యాలీలు నిర్వహించగా, విద్యార్థులతో కలిసి ఎంజీఎం సర్కిల్ వద్ద మానవహారం, ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలు చేపట్టి ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ స్లొగన్స్, ప్లే కార్డుల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలోజిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ వాజ్పేయి,కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రంఅదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ఆర్డీవో వరంగల్ సుమ, స్వీప్ నోడల్ అధికారి, డీఎస్డీవో భాగ్యలక్ష్మి పాల్గొని ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో, ఓటరు అవగాహన కార్యక్రమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై చైతన్యం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కి ఆదివారం రాష్ట్రపతి చేతుల మీదుగా విశిష్ట పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రా ఒగం కలెక్టర్ కి ప్రత్యేక అభినఒదనలు తెలిపింది.కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. రామచంద్రం గారు ముఖ్య అతిథిగా పాల్గొని 16వ జాతీయ



ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1950లో జాతీయ ఎన్నికల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, దాని పురస్కారంగా 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది "వీఎ ×అఒఱఋ, వీఎ ఎశీవ" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఓటు అనేది ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే శక్తివంతమైన ఆయుధమని, ఓటుకు అమ్ముకుని వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టే పరిస్థితులు రావద్దని హెచ్చరించారు. రాబోయే ఐదు సంవత్సరాల రాష్ట్ర భవిష్యత్ ప్రతి ఓటరు చేతుల్లోనే ఉందని, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించి తమ ప్రాంతం, గ్రామం, మండలం, జిల్లా అభివృద్ధిలో ముందంజలో నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంలో బీఎల్‌ఓల పాత్ర కీలకమని, ఓటరు జాబితాలో పొరపాట్లు సరిదిద్దడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, చిరునామా మార్పులు నవీకరించడం వంటి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.జడ్పీ సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ, యువతకు అవగాహన కల్పిం చేందుకు స్వీప్ కార్యకలాపాలు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టి పోలింగ్ శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటును దుర్వినియోగం చేయకుండా నిష్పక్షపాతంగా వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు శ్రీ గణేష్ కుమార్ సందేశాన్ని పీపిటి ద్వారా ప్రజ లకు వినిపించారు. సీనియర్ సిటిజన్లను గుర్తించి సన్మానించగా, 18 సంవత్సరాలు నిండిన యువతను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి, స్వీప్ నోడల్ ఆఫీసర్, డీఎస్డీవో భాగ్యలక్ష్మి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎల్‌డీఎం రాజు, ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు పుష్పితాలయం అందించగా, బీఎల్‌ఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమన్న దర్శనంలో ఐఏఎస్ అధికారిగా నియామకమైన శ్యామ్ ప్రసాద్ లాల్

-రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ
- రాజన్న ఆలయ ఈఓ రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా కన్ఫామ్ ఐఏఎస్ అధికారిగా నియామకమైన శ్యామ్ ప్రసాద్ లాల్ కుటుంబ సమేతంగా మరియు తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాయుడు సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వచనం అందజేశారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు ఇచట ఆలయ అధికారులు సూపర్డెంట్ శ్రీనివాస్ శ్రీకాంత్ అశోక్ పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేద్దాం



- జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అంతకముందు జాతర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే గారు పరిశీలించారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ గా వంచ రంగారెడ్డి డైరెక్టర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర పాలకవర్గం అధికారులు సమన్వయంతో జాతరని విజయవంతం చేయాలని కోరారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా



ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.భక్తుల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జాతర ప్రాధాన్యత పెంచేలా కృషి చేద్దామని, మనందరి బాధ్యత అని అన్నారు. పాలకవర్గ సభ్యులు సేవకుల పనిచేయాలని, ప్రతి ఒక్కరు టీం వర్క్ చేద్దామని అన్నారు.

# బీసీ బిల్లుల కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేయాలి

- బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు నరేందర్ డిమాండ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా పెండింగ్‌లో ఉన్న బిల్లులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి తీసుకోవాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. ఈ నెల 27న ఢిల్లీలో నిర్వహించే కేంద్ర అఖిలపక్ష సమావేశంలో పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులపై సమగ్రంగా చర్చించాలని ఆయన కోరారు. 28 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర మరియు జాతీయ పార్టీల ఎంపీలు బీసీల హక్కుల కోసం గళమెత్తాలని, అవసరమైతే పార్లమెంటును స్తంభింపజేయాలని పిలుపునిచ్చారు. బీసీ ఓట్లతో గెలిచిన ఎంపీలు ఈ విషయంలో వెనకడుగు వేస్తే తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన స్పష్టం చేశారు.స్థానిక ఎన్నికలు, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన బిల్ నెంబర్ 3 మరియు 4 ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని నరేందర్ పేర్కొన్నారు. "మేము చట్టాలు చేశాం.. ఇక తేల్చాల్సింది గవర్నర్, రాష్ట్రపతి, కేంద్రమే" అంటూ కాంగ్రెస్ నాయకులు బాధ్యత నుండి తప్పుకోవడం సరికాదని ఆయన విమర్శించారు. కేవలం పార్టీ పరంగానే కాకుండా, చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు కావాలంటే కోర్టులతో న్యాయ పోరాటం, కేంద్రంతో రాజకీయ పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీల ఆకాంక్షలు నెరవేరకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ కప్ క్రికెట్ టోర్నమెంట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూసాల సంతోష్,ఎడెల్లి సుదర్శన్, ముద్దంగుల అంజయ్య, షేక్ ఇబ్రహీం మరియు చెర్ల ప్రశాంత్,పెండేల అశోక్ రుద్రవేణి నాగరాజు,బూర అంజయ్య, బాలగోని సతీష్,రాజు, ఇమామ్, దేవరాజు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## శరవేగంగా వేములవాడ తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి పనులు

- పనులను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అభివృద్ధిలో కీలకమైన తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు సాకారం అవుతుండటంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బ్రిడ్జి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఆదివారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ బ్రిడ్జి పూర్తయితే వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు, రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయి. అలాగే తిప్పాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది వేములవాడ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.









## బయ్యారం మండల వ్యవసాయ కార్యాలయం రైతు వేదికలోకి మార్పు

**బయ్యారం,నీలగిరి వార్త**

బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఈ పాత కార్యాలయాన్ని రికార్డులను భద్ర పరచుటకు ఉపయోగించనున్నామని, ప్రస్తుత మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని రైతు వేదికలోకి మార్చడం జరిగిందని వ్యవసాయ అధికారి కే. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ప్రాంగణంలో సిబ్బంది, రైతులకు కూర్చునే విధంగా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,ఇకపై వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని సేవలు రైతు వేదిక బయ్యారంలోనే అందించబడతాయని వారు తెలిపారు. రైతులు ఈ మార్పును గమనించి వ్యవసాయ సేవల కోసం రైతు వేదిక ను సంప్రదించాలన్నారు. ఈ మార్పు జనవరి 26,2026 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

### జాతీయ ఓటరు దినోత్సవంలో వక్తల పిలుపు

### ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలని హితవు

**నాగర్ కర్నూల్ జనవరి 25 నీలగిరి వార్త**

భారత రాజ్యాంగం స్ఫూర్తితో ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని నాగర్ కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. అదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ హాజరయ్యారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ సందేశాన్ని చదివి వినిపించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సీతారాం నాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ.. దేశ ఉజ్వల భవిష్యత్తుకు ఓటే ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిజాయితీగా వినియోగించుకోవాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ గుర్తింపు పొందిందని, జాతీయస్థాయిలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రధాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాలన్నీ విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్యానికి మన దేశం ఒక ప్రత్యేక గుర్తింపు పొందింది అన్నారు. 1951లో ప్రారంభమైన తొలి సాధారణ ఎన్నికల నుంచి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, ఓటు హక్కు విలువ, ప్రాధాన్యతను విద్యార్థులకు ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా – మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ పాలన జరుగుతోందని, అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం 1951లో అక్షరాస్యత తక్కువ ఉన్న సమయంలోనూ అందరినీ ఓటింగ్ లో భాగస్వామ్యం చేసేందుకు అప్పటి భారత ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ నేతృత్వంలో ఎలక్షన్ సింబల్ ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా అదే స్ఫూర్తితో నిర్వహించాలని, ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ యువతకు వెసులుబాటు కల్పించిందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జాతి, కుల, మత, లింగ, వర్ణ భేదాలు, బడుగు, బలహీన వర్గాలు అనే తేడా లేకుండా పద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలు పోటీల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ స్తాయి పోలింగ్ అధికారులకు సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని సుజాత, జిల్లా పశు వర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు .





## ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుంది

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణంలోని పలు చర్చిలలను సందర్శించారు..వారు మాట్లాడుతూ సాటి మనుషుల మధ్య ప్రేమ, సమాజ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బోధన అన్నారు..ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తూ, సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు..పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు వేములవాడ పట్టణంలో 1 కోటి 30 లక్షలతో క్రిస్టియన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని పిలుపునిచ్చారు








## దండేపల్లిలో లయన్స్ క్లబ్ భవనం ప్రారంభోత్సవం

**దండేపల్లి జనవరి-25 నీలగిరి వార్త**

దండేపల్లి మండలం లోని నూతన లయన్ క్లబ్ సేవ భవనాన్ని ఆదివారం ప్రారంభించిన లయన్ డిస్ట్రిక్ గవర్నర్ కోదండరాం దండేపల్లి లయన్ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ కొండ జనార్ధన్, గడ్డం రాంచందర్ మరియు కళ్యాం రాజన్న కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేస్తామని ప్రపంచవ్యాప్తంగా కంటి చూపు, డయాబెటిస్, ఆకలి, పర్యావరణం, బాల్య క్యాన్సర్ మరియు విపత్తు నివారణ వంటి ప్రధాన రంగాలలో ఉచిత సేవలను అందిస్తుంది. కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ, ఉచిత శిక్షణలు, మరియు అవసరమైన వారికి వైద్య సహాయం చేయడం ద్వారా కమ్యూనిటీలకు సహాయం అందుస్తున్నామని తెలిపారుకార్యక్రమం లో లయన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు




## మార్కాపురం ప్రజలకు విలవేల్పైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వెండి రథోత్సవం

**మార్కాపురం జిల్లా జనవరి : 25 నీలగిరి వార్త**

మార్కాపురం పట్టణ ప్రజలకు విలవేల్పుగా నిలిచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వెండి రథోత్సవం ఉత్సవాల ప్రధాన ఆకర్షణగా అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక శిల్పకళతో, విద్యుద్దీపాల అలంకరణలతో తీర్చిదిద్దిన వెండి రథం వైభవోపేతంగా మెరిసి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకార సేవల అనంతరం సూర్య వాహన సేవతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పలు వాహన సేవల మధ్య ప్రధాన ఘట్టంగా నిర్వహించిన వెండి రథోత్సవం సందర్భంగా స్వామివారిని అద్భుతంగా అలంకరించిన వెండి రథంపై అధిరోహింపజేసి పట్టణ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. వెండి రథంపై విరాజిల్లిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. పుష్పాల అలంకరణలు, విద్యుద్దీపాల కాంతులు, మంగళ వాయిద్యాలు, హరిహర నామస్మరణల మధ్య వెండి రథం సాగిన ఊరేగింపు పట్టణమంతా భక్తి పరిమళాలతో నింపింది. ప్రతి వీధిలో భక్తులు పూల వర్షం కురిపిస్తూ స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం అల్పాహారాలు, మధ్యాహ్నం అన్నసంతర్పణగా భోజనాలు, సాయంత్రం తేలిక పాటి తినుబండారాలు విస్తృతంగా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రాత్రి కూడా భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. కులమత భేదాలు లేకుండా భక్తులందరికీ అన్నప్రసాదం అందించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం రాత్రి చంద్రప్రభ వాహన సేవతో ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. చంద్రప్రభ వాహనంపై స్వామివారి దర్శనం భక్తుల్లో భక్తి పరవశాన్ని కలిగించింది. ఈ వెండి రథోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ కమిటీ సభ్యులు, స్వామివారి సేవకులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు విశేషంగా కృషి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్థిక భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కొవ్వూరు పట్టణానికి చెందిన 4 గురు సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1,72,425/-ల విలువగల చెక్కులను లబ్దిదారులకు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ



కృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని , టిడిపి కొవ్వూరుపట్టణ అధ్యక్షులు అర్జిల్లీ రామకృష్ణ వట్టికూటి వెంకటేశ్వరరావు , పెనమాక జయరాజు బర్ల శీను బొబ్బిలి పేర్రాజు కొక్కిరిపాటి వెంకటేష్ వగల ప్రదీప్ కూటమి నాయకుడు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామంలో సీనియర్ ఓటర్లను సొసైటీ చైర్మన్ సుంకర సత్తిబాబు సన్మానించారు. గ్రామస్తులకు ఓటు విలువ పై అవగాహన కల్పించారు. కొవ్వూరు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు టిడిపి సీనియర్ నాయకులు చౌటుపల్లి సూర్యనారాయణ స్థానిక కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా రథసప్తమి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రథ సప్తమి సందర్భంగా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆకాయ ప్రాంగణం లో ప్రత్యేక పూజలు జరిగాయి. మాఘ మాసం లో జరిగే సౌరయాగం, సూర్య నమస్కారాల్లో భాగంగా రథ శప్తమి పూజ నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రక్కిలంక, తాళ్లపూడి గ్రామాల్లో రథోత్సవం జరిగింది. అర్చక ప్రముఖులు కౌతావరపు విశ్వనాథ శర్మ అద్వర్యం లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.



# శ్రీ మఠం లో ఘనంగా రథసప్తమి వేడుకలు

- భక్తులతో కిటకిట లాడిన శ్రీ మఠం ప్రాంగణం...

**మంత్రాలయం, జనవరి 25 నీలగిరి వార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో ఆదివారం రోజున రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథసప్తమిని పురస్కరించుకొని బృందావననికి పంచామృత, అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు వివిధ రకాల పూలతో అలంకరించారు. మహా పంచ వాహనోత్సవాలు స్వర్ణ పల్లకి, వెండి గజవాహనం, చెక్క, బంగారు, వెండి నవరత్న రథోత్సవాలలో దేవతామూర్తుల చిత్రపటాలను ఉంచి మంగళ వాయిద్యాలతో ప్రకారం చుట్టూ ఊరేగించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులను ఆశీర్వదించారు.

# మానవత స్వచ్ఛంద సేవ ఆర్థిక సహాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు - చాగల్లు, కొవ్వూరు మండల మానవత స్వచ్ఛంద సేవ సంస్థ జనవరి నెలాఖరు ఆదివారం సమావేశం చాగల్లు మండలం మీనానగరం గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో 6 కుటుంబాల వారికి సేవా సంస్థ తరుపున ఆర్థిక సహాయం చెక్కు ద్వారా అందించడం జరిగింది ఆగడ్డ శిరీష కుటుంబానికి వారి పిల్లల విద్య నిమిత్తం రు.5000/- మీసాల లక్ష్మి కుమారుని వైద్యం నిమిత్తం రు.5000/- కొత్త రమ్యహాసిని వైద్యం నిమిత్తం రు.5000/- మీనానగరం గ్రామవాసులు ఇద్దరికి బొల్లా సూరిబాబు మరియు కోనాల లక్ష్మణరావు లకు చెరో 2500రు.లు చెక్కు ద్వారా ఆర్థిక సహాయం చాగల్లు-కొవ్వూరు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ తరుపున అందించారు. ఈకార్యక్రమంలో శాంతిరథం దాతలు గెడా శ్యామ్ మానవత డైరెక్టర్ ఆళ్ళ వీర వెంకట సత్యనారాయణ (పెద్దబాబు) ,మీనానగరం గ్రామ ప్రముఖులు మానవత కన్వీనర్ మేకారాజు , ఆత్మీయ సహకార కమిటీ ఛైర్మన్ రావిపాటి రాధాకృష్ణ , సెక్రటరీ పర్వతని సూరిబాబు , నెలటూరు గ్రామ కన్వీనర్ తాళ్ళూరి మాధవ , మల్లవరం గ్రామ కన్వీనర్ శ్రీ నిట్ల సూరిబాబు , ప్రెసిడెంట్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్, వార్డు మెంబర్ కోనాల బాబూరావు మరియు సుమారు 50 మంది మానవతావాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# హలో నిరుద్యోగి - చలో విజయవాడ

**మంత్రాలయం, జనవరి 25 నీలగిరి వార్త**

మంత్రాలయంలో నిరుద్యోగ రణభేరి వాల్ పోస్టర్లను జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బాబు షూరిటీ- జాబ్ గ్యారెంటీ ప్రచారం నిర్వహించి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 2 జనవరి లు పూర్తి కావస్తున్నా జాబ్ కేలండర్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ ప్రకటనలకే పరిమితం అవుతూన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం మెడలు వంచి జాబ్ క్యాలెండర్ సాధించుకోవడం కాకుండా వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని, నిరుద్యోగ భృతిని రాబట్టడం కోసం ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 31 న నిరుద్యోగ రణభేరి పేరుతో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతి ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ పటేల్ ,మండల కార్యదర్శి ఎం.రాజు, జెర్మియా,చిన్న రాజు,హుస్సేన్, నవీన్,దావీదు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి బోగా వీరేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం.. వైసీపీ మండల అధ్యకులు జి.భీమి రెడ్డి

**మంత్రాలయం, జనవరి 25 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం పరిధి లో గల రచ్చుమర్రి గ్రామంలో బోగా వీరేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్సీపీ మండల ఆధ్యక్షులు జి.భీమి రెడ్డి అన్నారు. ఆదివారం రోజున రచ్చుమర్రి గ్రామానికి చేరుకుని బోగా వీరేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల తరుపున తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును బోగా వీరేష్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, వైఎస్సార్సీపీ నాయకులు రోగప్ప, బొజ్జప్ప, నారయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడిప్రజాస్వామ్యం లో ఓటు హక్కు చాలా కీలక మైనదని 18 సంవత్సరాలు దాటిన యువత ఓటర్ల గా నమోదు చేయించుకుని తమ ఓటు హక్కు వినియోగించుకోవటం ద్వారా ఉత్తమ ప్రభుత్వాలను ఎన్నుకోవాలి అని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఎన్నికల సంఘం సూచనల ప్రకారం నిర్వహించు కోవటం లో భాగంగా తాళ్లపూడి లో కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం 2011 నుంచి జరిగుతోందని, దీన్ని పురస్కరించు కుని కాలేజి, స్కూల్ లో విద్యార్థులకు వ్యాసరచన క్విజ్, వ్రక్రుత్వపు పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న వారితో సహా 35 మందికి సర్టిఫికెట్స్ బహుమతులు అందించారు. ఈ కార్యాక్రమాన్ని నిర్వహించిన మండల ఏ.ఎస్.ఓ నాయుడు మాట్లాడుతూసీనియర్ సిటిజన్స్ 6 గురికి సన్మానం చేశారు. జాతీయ ఓటర్లు డే ప్రతిజ్ఞ చేయించారు, ప్రాధాన్యత గురించి స్పీచ్ ఇచ్చారు. యువ ఓటర్ల నమోదు, భాగస్వామ్యం పెరగాలని కోర్రారు. ఓటు హక్కు కల్పిస్తూ మంజూరైన కొత్త కార్డులను అందించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. మండలం లోని అన్ని 44 పోలింగ్ కేంద్రాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.




# అంగరంగ వైభవంగా బల్లల పండగ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కులవృత్తినే జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్న రజకులకు గంగమ్మ తల్లి ఆశీస్సులు నిరంతరం ఉండాలని ప్రతి ఏటా బల్ల ల పండుగ నిర్వహించడం జరుగుతుందని గౌతమి రజక జన సేవా సంఘం అధ్యక్షులు కోటీ చుక్కల సత్యనారాయణ అన్నారు. ఆదివారం బల్లల పండుగ సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని గోదావరి గట్టున గౌతమి రజక జన సేవా సంఘం కుటుంబ సభ్యులు బల్లల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు అర్జిల్లీ రామకృష్ణ, దాయన రామకృష్ణ హాజరయ్యారు. గరగ నృత్యాలతో తీన్మార్ డప్పులతో రజక కుటుంబ సభ్యులు సంతోషాల మధ్య ఊరేగింపుగా గోదావరి నదిని చేరుకొని బల్లలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగౌతమి రజకజన సేవా సంఘం ఉపాధ్యక్షులు వేల్పూరి శ్రీనివాసరావు, సెక్రటరీ పొన్నాడ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కోటి చుక్కల నాగేశ్వరరావు, దువ్వాపు శీను భీమవరపు సత్తిబాబు ఎం పోశయ్య రజక కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా బల్లల పండగ

**కొవ్వూరు :**

నిత్యం గంగమ్మ ఒడిలో కుల వృత్తిని చేసుకుంటూ జీవిస్తున్న రజకులకు ఎటువంటి ప్రమాదంలో సంభవించకుండా చల్లని తల్లి గంగమ్మ ఆశీస్సులు నిత్యం ఉండాలని బల్లల పండుగ జరుపుకోవడం జరుగుతుందని శ్రీ గౌతమి రజక సేవా సంఘం అధ్యక్షులు పత్తిపాటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ గౌతమి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో బల్లలపండుగను ఘనంగా నిర్వహించారు. రజక కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు గోదావరి నది తీరాన ఉన్న బల్ల లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్చిపోయాను ఈ కార్యక్రమానికి దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు అర్జిల్లీ రామకృష్ణ , దాయన రామకృష్ణ శ్రీగౌతమి రజక సేవా సంఘం కార్యదర్శి ముక్కాముల శ్రీనివాస్ చాగంటి వెంకటేశ్వరరావు, కే. రమణ,చాగంటిశివ రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కైగాల రామకృష్ణ ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవా అవార్డును జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా అందుకున్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 ను పురస్కరించు కొని జిల్లాస్థాయి లో ఉత్తమ ఎలక్షన్ సూపర్వైజర్ గా కె.వి.వి. రామకృష్ణ (సీనియర్ అసిస్టెంట్) ఎంపిక అయ్యారు. ఈ మేరకు 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భన్గా జిల్లా కేంద్రం లో తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతులు మీదుగా అవార్డ్ ను అందుకున్నారు. రామకృష్ణకు ఈ సందర్భం లో పలువురు అభినందించారు.




## తాడిపూడి గ్రామం లో సెల్ టవర్ నిర్మాణం ఆపాలని గ్రామస్తులు ధర్నా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం లో నివాస గృహ సముదాయల మధ్య సెల్ టవర్ నిర్మాణ పక్రియ ఆపాలని వార్డు ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు. చిన్న గ్రామం అయినా తమ గ్రామం లో ఇప్పటికే ఒక టవర్ ఉంది అని ప్రజలు ఆరోగ్యం పై ప్రభావం చూపేయ్ సెల్ టవర్ నిర్మాణం జరగనివ్వం అని తెలిపారు. చిన్న పిల్లలు ఉండే అంగన్వాడీ భవనానికి అతి దగ్గరలో నిర్మాణం పిల్లలు ఆరోగ్యం తో చేలగటం అని గ్రామస్తుడు గుర్రాల సతయ్యనారాయణ తెలిపారు.3 వేలు లోపు జనాభా ఉన్న తమ గ్రామం లో రెండో సెల్ టవర్ నిర్మాణం వాళ్ళ రేడియేషన్ కారణం తో ప్రజలు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉంది అని చెన్న శ్రీ రామ కొండ బాబు ఆవేదన వ్యక్తం చేసారు.. తమ గృహాన్ని అనుకుని నిర్మాణం చేస్తున్నారు అని చిన్న పిల్లలు తో ఇబ్బందిగా ఉంది అని వాపోయారు.. ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

